నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం
17 జూన్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

అన్న క్యాంటీన్లకు మళ్లీ

# శ్రీకారం చుట్టిన సీఎం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక. సూర్య బ్యూరో**

ఏపీలో ఐదేళ్ల విరామం తర్వాత తిరిగి అన్న క్యాంటీన్లు దర్శనమివ్వబోతున్నాయి. సుదీర్ఘ విరామం తర్వాత నామమాత్రపు ధరతో నిరుపేదల కడుపు నింపేందుకు సిద్ధమయ్యాయి. నిన్న సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు తన నాలుగో సంతకాన్ని అన్నక్యాంటీన్ల పునరుద్దరణపైనే చేశారు. దీంతో రాష్ట్రంలో తిరిగి ఈ క్యాంటీన్ల ప్రారంభానికి మార్గం సుగమమైంది.త్వరలో అధికారికంగా దీనిపై ఉత్తర్వులు కూడా జారీ కాబోతున్నాయి. అయితే గతంలో ఐదు రూపాయలకే భోజనం, టిఫిన్ కూడా అందించిన అన్న క్యాంటీన్లలో ఐదేళ్ల విరామం తర్వాత కూడా అవే ధరలు ఉండబోతున్నాయా లేక పెరుగుతున్నాయా అన్న చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఈ ఐదేళ్లలో ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది. బియ్యం, పప్పుదినుసుల రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. ఇలాంటి సమయంలో అన్న క్యాంటీన్లలో ధరలపై జరుగుతున్న చర్చకు తెరదించుతూ స్వయంగా సీఎం చంద్రబాబు క్లారిటీ ఇచ్చేశారు. సీఎంగా నాలుగో ఫైలుపై అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తూ సంతకం చేసిన చంద్రబాబు..ఈసారి అన్న క్యాంటీన్లలో ఆహార

## ఇక పేదలకు తక్కువ ధరకే భోజన

ధరలను కూడా వెల్లడించారు. గతంలోలాగే ఈసారి కూడా టిఫిన్ ఐదు రూపాయలు, రెండు పూటలా భోజనం కూడా ఐదేసి రూపాయల చెప్పునే ఉంటుందని క్లారిటీ ఇచ్చేశారు. దీంతో పేదలకు ద్రవ్యోల్బణంతో సంబంధం లేకుండా పాత రేట్లకే భోజనం, టిఫిన్ లభించబోతున్నాయి. అంటే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం కలిపినా రోజుకు కేవలం 15 రూపాయలే అవుతుంది. దీంతో మిగతా 3వ పేజీలో





ఐపీఎస్ అధికారి బిందు మాధవ్‌పై

# సస్పెన్షన్ ఎత్తివేత

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఐపీఎస్ అధికారి గరికపాటి బిందు మాధవ్‌పై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే సర్వీసులోకి తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొంది. ఎన్నికల సమయంలో పల్నాడు జిల్లాలో అల్లర్లు జరిగాయి. హింసాత్మక ఘటనలు జరిగిన నేపథ్యంలో అప్పటి పల్నాడు జిల్లా ఎస్పీగా ఉన్న బిందు మాధవ్‌ను సస్పెండ్ చేస్తూ గతంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఘటనలు జరిగిన తీరుపై ఐపీఎస్ అధికారి బిందు మాధవ్ వివరణ ఇచ్చారు. వివరణను పరిశీలించిన అనంతరం సంతృప్తి చెందిన అధికారులు సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేశారు.



పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే

# రాజధాని నిర్మాణం

పురపాలక శాఖ మంత్రి : మంత్రి నారాయణ వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా నారాయణ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. వెలగపూడిలోని సచివాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఉన్నతాధికారులు, సిబ్బంది అభినందనలు తెలపగా.. రాజధాని అమరావతి రైతులు సన్మానించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడారు. “త్వరలో రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభిస్తాం. 15 రోజుల్లో అధ్యయనం చేసి టౌమ్‌బౌండ్ నిర్ణయిస్తాం. పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే రాజధాని నిర్మాణం చేస్తాం. రాజధాని తొలి దశ పనులకు రూ.48 వేల కోట్లు ఖర్చవుతాయి. మూడు దశల్లో రూ. లక్ష కోట్ల ఖర్చు అవుతుంది. రాజధానిలో రోడ్లు మిగతా 3వ పేజీలో

# డ్యూటీ ఎక్కిన మనోహర్

4లో

కేన్సర్ రహిత ఆంధ్రప్రదేశ్

# దిశగా అడుగులు

రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**తుళ్లూరు మేజర్ న్యూస్**

కేన్సర్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖ మంత్రిగా సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎయిమ్స్ తరహాలో మెరుగైన వైద్య సేవలు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని, అందుకు అవసరమైన మౌలిక వసతులను మెరుగు పర్చడంతో పాటు సిబ్బందికూడా సమకూర్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఆదివారం ఉదయం 10.20 గంటల సమయంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల్లో అత్యధికంగా కేన్సర్ వ్యాధితో మరణిస్తున్నారని, ప్రతి ఏడాది సగటున 48 వేల మంది కేన్సర్ మహమ్మారి బారిన పడుతూ ప్రాణాలు కోల్పోతున్నా రన్నారు. ఓరల్, బ్రెస్టు, సర్వైకల్ కేన్సర్ల నివారణకై ప్రజల్లో సరైన అవగాహన కల్పించడంతో పాటు కేన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించి ముందస్తు వైద్య సేవలు అందజేయాలనే లక్ష్యంతో దాదాపు 5 కోట్ల 30 లక్షల మందికి స్క్రీనింగ్ చేసేందుకు నిర్ణయం తీసుకుంటూ తొలి సంతకం చేయడం జరిగిందన్నారు. ఇందుకై ఇంటింటి సర్వే నిర్వహించేందుకు అవసరమైన శిక్షణను ఏ.ఎన్.ఎం.లు, ఆషాలు ఇతర అంబాసిడర్లకు హెూమీ బాబా కేన్సర్ ఇన్ స్టిట్యూట్ ద్వారా ఇప్పించేందుకు చర్యలు తీసుకోవడంజరుగుచున్నదన్నారురాష్ట్రంలో కేన్సర్ వ్యాధి నియంత్రణకు ఆరోగ్యశ్రీ పథకం క్రింద గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.600 కోట్లను వెచ్చినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా 18 సంవత్సరాల లోపు విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం క్రింద మిగతా 3వ పేజీలో

# TSPSC Group-I Group-II Exams తెలంగాణా జాగ్రఫీ

**తెలంగాణలో రవాణా సౌకర్యాలు**

**1) రోడ్డు రవాణా :**

- ఎన్.హెచ్.-7 (కొత్త నెంబరు :44) :మహారాష్ట్ర సరిహద్దు నుండి ఆదిలాబాద్- హైదరాబాద్ మీదుగా అనంతపురం వరకు
- ఎన్.హెచ్.-9 (కొత్త నెంబరు 65): కర్ణాటక సరిహద్దు నుండి మెదక్‌లోని జహీరాబాద్ మీదుగా హైదరాబాద్-సూర్యపేట- కోదాడ-విజయవాడ వరకు.
- ఎన్.హెచ్.-16 (కొత్త నెంబరు 63): ఇది నిజామాబాద్-జగిత్యాల-మహారాష్ట్ర సరిహద్దు వరకు
- ఎన్.హెచ్.-202 (కొత్తనెంబరు 163): హైదరాబాద్-యాదగిరి గుట్ట
- ఎన్.హెచ్.-222 (కొత్త నెంబరు 61): నర్సాపూర్-నిర్మల్ వరకు వెళ్ళి ఎన్.హెచ్.-7 ను కలుస్తుంది.
- సికింద్రాబాద్ నుండి కరీంనగర్ మీదుగా రామగుండంను కలుపుతూ ఉన్న రోడ్డు మార్గాన్ని రాజీవ్ రహదారి అంటారు.
- తెలంగాణలో 2వ పెద్ద బస్‌స్టేషన్: బీ.ఆర్. అంబేద్కర్, కరీంనగర్.

**2. రైల్వే రవాణా :**

- 1879 సంవత్సరంలో నిజాంస్ గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే పేరుతో నిజాం రైల్వే సంస్థ స్థాపించబడినది.
- రాష్ట్రంలో నిర్మించబడిన మొట్టమొదటి రైల్వే లైను : సికింద్రాబాద్-వాడి
- రాష్ట్రంలో విద్యుదీకరణ చేయబడిన మొట్టమొదటి రైల్వే ట్రాక్: మధిర (ఖమ్మం)-విజయవాడ 1972
- తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఒకే ఒక్క రైల్వే జోన్ : దక్షిణ మధ్య రైల్వే జోన్ (ఎస్‌సిఆర్) 1966

**3. వాయు రవాణా :**

- రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (శంషాబాద్ –హైదరాబాద్) 2005లో నిర్మాణం ప్రారంభం. 2008 మార్చి 23 నుండి విధులు నిర్వహించడం.
- తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఇది.
- బేగంపేటలో దేశీయ విమానాశ్రయం కూడా కొనసాగుతోంది.
- ఈ విమానాశ్రయానికి చేరడానికి పి.వి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే మరియు నెహ్రూ ఔటర్ రింగ్‌రోడ్డు తన సేవలను అందిస్తుంది.

**4. జలరవాణా :**

- తెలంగాణకు సముద్రమావరించి లేనందున నీటి మార్గాలు లేవు.
- గోదావరి-కృష్ణ నదుల్లో పడవలు, చిన్నచిన్న స్టీమర్లు ద్వారా తెప్పల ద్వారా ప్రయాణికులను చేరవేయడం జరుగుతుంది.
- శ్రీశైలం నుండి నాగార్జునసాగర్‌కు, భద్రాచలం నుండి పోలవరం మరియు రాజమండ్రికు సంవత్సరంలో కొద్ది కాలం స్టీమర్లు నడుస్తాయి.

**1. తెలంగాణలో అతిపెద్ద బస్‌స్టేషన్ ఏది? ఎక్కడ ఉన్నది?**
1. మహాత్మాగాంధీ బస్ స్టేషన్ – హైద్రాబాద్
2. డా. బిఆర్ అంబేద్కర్ బస్ స్టేషన్ – కరీంనగర్
3. హన్మకొండ బస్ స్టేషన్ – హన్మకొండ
4. ఖమ్మం బస్ స్టేషన్ – ఖమ్మం.

**2. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి రోడ్డు మార్గాన్ని ఏ ప్రాంతాల మధ్య నిర్మించడం జరిగింది?**
1. హైదరాబాద్ – వాడి
2. హైదరాబాద్-షోలాపూర్
3. హైదరాబాద్-గోపాలపురం
4. హైదరాబాద్-బీదర్

**3. దేశంలోనే తొలి డిజిటల్ రైల్వే స్టేషన్ ఏది?**
1. నాంపల్లి 2. బాసర
3. కాచిగూడా 4. సికింద్రాబాద్

**4. క్రింది వాటిని జతపరుచుము**

| విమానాశ్రయం | ప్రాంతం |
|---|---|
| 1. బేగంపేట | ఎ. శంషాబాద్ |
| 2. రామగుండం | బి. వరంగల్ |
| 3. మామునూరు | సి. పెద్దపల్లి |
| 4. ఎన్.టి.ఆర్ | డి. హైదరాబాద్ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
3. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
4. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**5. మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ గురించి సరైన ప్రవచనాలను గుర్తించుము**
ఎ. దీని పాతపేరు ఇమ్లీబన్ బస్ స్టేషన్
బి. ఇది హైదరాబాద్‌లో గౌలిగూడలో ఉన్నది
సి. మూసినది యొక్క ఇమ్లీబన్ ద్వీపంలో ఈ బస్ స్టేషన్ నిర్మించారు.
డి. ఆసియాలోనే '3'వ అతిపెద్ద బస్ స్టేషన్
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**6. భారత్ మాల ప్రాజెక్టులో లేనటువంటి దానిని గుర్తించండి.**
1. సంగారెడ్డి–చంద్రాపూర్–రామగుండం
2. జగిత్యాల-కరీంనగర్-వరంగల్-ఖమ్మం
3. ఆర్మూర్-మంచిర్యాల-రామగుండం
4. సంగారెడ్డి-నాందేడ్-అకోలా

**7. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం క్రింది ఏ వాటా ప్రకారం నిర్మించబడినది?**
1. జి.ఎం.ఆర్. గ్రూప్ వాటా 44%
2. మలేషియా ఎయిర్‌పోర్ట్స్ హోల్డింగ్స్ బెర్హార్డ్ - 11%
3 తెలంగాణ ప్రభుత్వం వాటా - 12%
4. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా-13%

**8. సర్వీస్ విత్ కమిట్‌మెంట్, ప్రోగ్రెసివ్ విత్ ప్రైడ్ అనే నినాదం ఏ సెంట్రల్ రైల్వే యొక్క నినాదం?**
1. ఉత్తర మధ్య రైల్వే 2. పడమరమధ్య రైల్వే
3. దక్షిణమధ్య రైల్వే 4. తూర్పుమధ్య రైల్వే

**9 తెలంగాణ రాష్ట్రంలో క్రింది వాటిలో అతిపెద్ద రాష్ట్ర రహదారి ఏది?**
1. రాష్ట్ర రహదారి–18 2. రాష్ట్ర రహదారి–1
3. రాష్ట్ర రహదారి–16 4.రాష్ట్ర రహదారి–15

**10. క్రింది వానిలో సరియైన ప్రవచనాలను గుర్తించుము.**
ఎ. శ్రీశైలం నుండి నాగార్జున సాగర్‌కు కృష్ణానది జలరవాణాగా ఉన్నది.
బి. భద్రాచలం నుండి రాజమండ్రి వరకు గోదావరి నది జలరవాణా ఉన్నది
సి. కాకతీయుల కాలంలో మోటుపల్లి ఓడరేవును ఉపయోగించుకున్నారు.
డి. తెలంగాణ తీరకోస్తా 272 కి.మీ. చే ఉన్నది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**11. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) – తెలంగాణలో మొదటి రైల్వేలైన్ సికింద్రాబాద్-వాడీల మధ్య నిర్మించారు.
కారణం(ఆర్)–నిజాం రైల్వే ఆధ్వర్యంలో మొదటి రైల్వే నిర్మింపబడ్డాయి.
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఎ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజమైనది.

**12. పి.వి. నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే ఎక్కడ నుండి ఎక్కడ వరకు ఉన్నది?**
1. ఎమ్‌జిబిఎస్ నుండి శంషాబాద్ వరకు
2. జెబిఎస్ నుండి శంషాబాద్ వరకు
3. బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుండి రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు వరకు
4. మెహదీపట్నం (హైదరాబాద్) నుండి రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్ట్ వరకు.

**13. తెలంగాణలో రైల్వేబోగీలు తయారు చేస్తున్న ప్రాంతం ఏది?**
1. కాజీపేట 2. మౌలాలి
3. సికింద్రాబాద్ 4. కాచిగూడ

**14. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) – రవాణా మార్గాలన్నింటిలో కెల్లా అతితక్కువ ఖర్చుతో కూడుకున్న రవాణాగా జలరవాణా పేర్కొంటారు.
కారణం (ఆర్) – నీటికి కదిలే గుణం ఉండడం వలన దానిపై తేలే వస్తువులను సులభంగా కదిలిస్తుంది.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.




**15. నిజామ్స్ గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే పేరుతో రాష్ట్రంలో నిజాం రైల్వే సంస్థను ఏ సం.లో ప్రారంభించారు?**
1. 1868 2 1890
3. 1878 4. 1897

**16. క్రింది వానిలో సరైన ప్రవచనాలను గుర్తించుము**
ఎ. ఇంగ్లీష్ అక్షరాలను అనుబంధంగా కలిగి ఉన్న రహదారులు చిన్నచిన్న రహదారులు
బి. రాష్ట్ర రహదారులు రాష్ట్ర రవాణా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఆర్&బి నిర్వహిస్తుంది.
సి. రాష్ట్రంలో ప్రస్తుతం '24' రాష్ట్ర రహదారులు ఉన్నాయి
డి. రాష్ట్ర రహదారులు దేశ రోడ్ నెట్‌వర్క్‌లో 2.92% కలిగి ఉన్నాయి.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**17. తెలంగాణలో విద్యుదీకరణ చేయబడిన మొట్టమొదటి రైల్వే ట్రాక్ ఎప్పుడు ఎక్కడ నిర్మించారు?**
1. మహబూబాబాద్-విజయవాడ (1972)
2. మధిర-విజయవాడ (1972)
3.కాజీపేట-విజయవాడ (1976)
4. మధిర-ఖమ్మం (1970)

**18. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌కి సంబంధించి సరియైన అంశాలను గుర్తించండి.**
ఎ. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
బి.ఎన్.టి.రామారావు జాతీయ టెర్మినల్ విమానాశ్రయం
సి. శంషాబాద్ విమానాశ్రయం
డి. బేగంపేట దేశీయ విమానాశ్రయం
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3 ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**19. మెట్రోమాన్ ఆఫ్ ఇండియాగా పిలవబడే వ్యక్తి ఎవరు?**
1. శ్రీధరన్ 2. ముత్రైత్తన్
3. కాళిదాస్ 4. ఎమ్.ఎస్. స్వామినాధన్

**20. రాష్ట్రంలో రహదారులు తక్కువగా ఉన్న జిల్లా ఏది?**
1. కరీంనగర్ 2. పెద్దపల్లి
3. హైదరాబాద్ 4. ఆదిలాబాద్

**21. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఏయే రోడ్లును తన సర్వీసులను అందిస్తుంది?**
1. పి.వి. నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే
2. జవహర్‌లాల్ నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్
3. రాజీవ్‌గాంధీ జాతీయ రహదారి
4. మహాత్మాగాంధీ అంతర్జాతీయ రహదారి
1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. బి మాత్రమే 4. ఎ,బి,సి,డి

**22. సికింద్రాబాద్ నుండి కరీంనగర్ మీదుగా రామగుండం వరకు ఉన్న జాతీయ రహదారిని ఏమని పిలుస్తారు?**
1. పి.వి. నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే
2. రామగుండం జాతీయ రహదారి
3. సిద్దిపేట జాతీయ రహదారి
4. రాజీవ్‌గాంధీ జాతీయ రహదారి

**23. జాతీయ రహదారులు లేని జిల్లా?**
1. పెద్దపల్లి 2. కరీంనగర్ 3 . హైదరాబాద్ 4. సిద్దిపేట

**24. తెలంగాణ రాష్ట్రంలో అతిచిన్న జాతీయ రహదారి ఏది?**
1. ఎన్.హెచ్.-363 2. ఎన్.హెచ్.-365
3. ఎన్.హెచ్.-150 4. ఎన్.హెచ్.-167

**25. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) – వాయు రవాణా అత్యంత వేగవంతమైనది మరియు ఖర్చుతో కూడుకున్నది.
కారణం (ఆర్) – దేశం మొత్తం మీద విమానాశ్రయం కలిగివున్న ఏకైక సంస్థానం నిజాం సంస్థానం.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**26. హైదరాబాద్ దక్కన్ రైల్వే స్టేషన్ అని ఏ స్టేషన్‌ని పిలిచేవారు?**
1. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్
2. కాచిగూడ రైల్వే స్టేషన్
3. హైదరాబాద్ రైల్వే స్టేషన్
4. నాంపల్లి రైల్వే స్టేషన్

**జవాబులు : 1)1, 2)2, 3)3, 4)4, 5)4, 6)1, 7)2, 8)3, 9)2, 10)3, 11)1, 12)4, 13)2, 14)1, 15)3, 16)4, 17)2, 18)3, 19)1, 20)3, 21)2, 22)4, 23)1, 24)3, 25)2, 26)4**



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# షైన్ ఆనంద శరణాలయంలో బాలబాలికలకు వస్త్రాలు, పండ్లు, పెన్నులు పంపిణీ



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో అత్యధిక మేజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించిన సందర్భంగా ఆదివారం షైన్ ఆనంద శరణాలయంలో బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. మంగళగిరి పట్టణానికి 16 వార్డుకు చెందిన టీడీపీ నాయకులు జొన్నాదుల శివశంకర రావు ఆధ్వర్యంలో శరణాలయం విద్యార్థులకు బట్టలు, పళ్లు , పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ నారా లోకేష్ అత్యధిక మేజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించారన్నారు. నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మాజీ కౌన్సిలర్స్ రంగిశెట్టి నరేంద్ర (బాబి) గోలి నాగ శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ 16 వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు మంద్రు కాంతారావు, బిట్రా శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు తాడిబోయిన వెంకటేశ్వరరావు, మండేపూడి వీరయ్య, రంగిశెట్టి పెద్దబ్బాయి, గోలి ప్రకాష్, జొన్నాదుల సాయి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అభివృద్ధి పనులను రెండున్నరేళ్లలో పూర్తిచేస్తాం

## రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ



**తుళ్లూరు మేజర్ న్యూస్**

రాష్ట్ర రాజధాని అయిన అమరావతి అభివృద్ధి పనులను రానున్న రెండున్నర్రేళ్లలో పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా భాధ్యతలు చేపట్టిన పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9.06 గంటల సమయంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అయిన అమరావతిని ప్రపంచంలోనే తొలి ఐదు అత్యుత్తమ రాజధానుల్లో ఒకటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో అత్యుత్తమమైన డిజైన్ ను రూపొందించి అమలు పర్చుడం జరిగిందన్నారు. రాజధానిలో చేపట్టే ఎటు వంటి అభివృద్ధి కార్యక్రమమైనా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా సింగపూర్ ప్రభుత్వం సహాయంతో అత్యుత్తమమైన డిజైన్ ను రూపొందించి అమలు పర్చామన్నారు. రాష్ట్ర రాజధానికి సంబందించి అత్యుత్తమైన డిజైన్ను రూపొందించేందుకు సింగపూర్, చైనా, జపాన్, రష్యా, మలేషియా తదితర దేశాలను కూడా సందర్శించడం జరిగిందన్నారు. రాజధానిలో మెజారిటీ ప్రాంతం కవర్ అయ్యే విధంగా మౌలిక వసతుల కల్పనతో పాటు మంత్రులకు, కార్యదర్శులకు, అధికారులకు, ఉద్యోగుల నివాసానికి సంబంధించి భవనాల నిర్మాణానికి తొలి దశలో పనులను చేపట్టేందుకు గతంలో రూ.48 వేల కోట్ల తో టెండర్లను పిలిచి పనులను ప్రారంభించి, దాదాపు రూ. 9 వేల కోట్ల చెల్లింపులను కూడా చేయడం జరిగిందన్నారు. మంత్రులకు, కార్యదర్శులకు, అధికారులకు, ఉద్యోగుల నివాసానికి సంబంధించి భవనాల నిర్మాణం కూడా దాదాపు 90 శాతం పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. రాజధాని నిర్మాణానికి అవసరమైన భూ సేకరణలో భాగంగా 2015 జనవరి 1 న ల్యాండ్ పూలింగ్ కు నోటిఫికేషన్ ఇస్తే 2015 ఫిబ్రవరి 28 వ తేదీ అర్ధరాత్రికల్లా ఎటు వంటి లిటిగేషన్ లేకుండా 34 వేల ఎకరాలను రైతులు ప్రభుత్వానికి అందజేశారన్నారు. అటు వంటి రాజధాని అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణానికి గతంలో ఎంతో స్టడీ చేసి మంచి అనుభవాన్ని సాధించడం జరింగిందని, అదే దృష్టితో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మళ్లీ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు తమ అప్పగించారన్నారు. నేటి నుండీ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ రానున్న పదిపహేను రోజుల్లో ఒక క్లారిటీకి వచ్చి, ఏ సమయంలోపు ఏది పూర్తి చేస్తాము అనే విషయాన్ని కూడా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెపుతూ రాజధాని అభివృద్ధి విషయంలో గతంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్నే అమలు పరుస్తామన్నారు. అమరావతి అభివృద్ధి పనులను మూడు దశల్లో నిర్వహించేందుకు గతంలో ప్రణాళిక రూపొందించి అమలు పర్చడం జరిగిందన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధికి తొలిదశలో రూ.48 వేల కోట్లు అవుతాయని అంచనా వేయడం జరిగిందన్నారు. ఈ తొలి దశ పనులతో సీటీ నిర్మాణ పనులు పూర్తి అవుతాయని, రెండో దశలో మెట్రో రైలు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య బాధ్యతలు చేపట్టిన మంత్రి నారాయణ%ౌ% ఆదివారం ఉదయం 9.06 గంటల సమయంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పొంగూరు నారాయణ బాధ్యతలు చేపట్టారు. అమరావతి సచివాలయం రెండో బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్లో ఆయనకు కేటాయించిన ఛాంబరులో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఎంతో ఘనంగా రాష్ట్ర మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. మంత్రిగా భాధ్యతలు చేపట్టేందుకు సతీసమేతంగా రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన ఆయనకు వేదపండితులు పూర్ణకుంభంతోను అధికారులు పుష్పగుచ్ఛాలతోను ఘనంగా స్వాగతం పలికారు. పండితుల వేదమంత్రాల మధ్య శాస్త్రోత్తంగా ఆ భగవంతునికి పూజలు జరిపిన తదుపరి తమ సీటులో ఆసీనులయ్యారు. రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సిఎస్ వై.శ్రీలక్ష్మీ, సిడిఎంఎ శ్రీధర్, సి.ఆర్.డి.ఏ. కమిషనర్ వివేక్ యాదవ్, అదనపు కమిషనర్ కట్టా సింహాచలం, విజయవాడ మున్సిఫిల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్, సిఆర్డిఏ చీఫ్ ఇంజనీర్ లు ఎన్.వి.ఆర్.కె. ప్రసాద్, సిహెచ్.ధనంజయ్ తదితరులతో పాటు పలువురు అధికారులు, అనధికారులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

# నాగయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన డొక్కా



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** ఇటీ వల ఆకస్మికంగా మృతి చెందిన ఎమ్మార్పీ ఎస్ అమరా వతి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మల్లవరపు నాగయ్య మాదిగ మృతి పట్ల ఆదివారం మాజీ మంత్రివర్యులు టిడిపి సీనియర్ నాయకులు డొక్కా మాణిక్య వరప్రసాద్, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పంపిన ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు టిడిపి నాయకులు కట్టెపోగు ఉదయ్ భాస్కర్,కుక్కమళ్ళ సాంబశివరావులు చేతులు మీదుగా నాగయ్య కుటుంబా సభ్యులకు అందజేశారు.

# సత్య కుమార్ యాదవ్ సన్మానించిన అమరావతి జేఏసీ నేతలు



**తుళ్లూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ఆదివారం అమరావతి సచివాల యంలో జేఏసీ నేతలు కలిసి సన్మానించారు. అమరావతి జేఏసీ రైతు కమిటీ నాయకులు ఉప్పలపాటి సాంబశివరావు, జొన్నలగడ్డ కిరణ్ కుమార్ జొన్నలగడ్డ వినయ్ జమ్ముల కిరణ్( బాబి) ఆకుల ఉమామహేశ్వరరావు బెల్లంకొండ నరసింహారావు లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దుశ్యాలువతో ఆయనను సత్కరించారు. అమరావతి అభివృద్ధి తో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సమగ్రాభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారని జేఏసీ నేతలు పేర్కొన్నారు.

# అన్న క్యాంటీన్లకు మళ్లీ శ్రీకారం చుట్టిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

రోజుకు 15 రూపాయలకే పేదల కడుపు నింపేందుకు సర్కార్ సిద్ధం కావడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

**అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై మంత్రి నారాయణ సమీక్ష..**

3 వారాల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి నారాయణ వెల్లడించారు. అన్న క్యాంటీన్ ఏర్పాటుపై, విధి విధానాలపై ఆయన సమీక్షించారు. పునరుద్ధరించిన అన్న క్యాంటీన్లలో ఇప్పుడు కూడా రూ.5కే భోజనం, అల్పాహారం. ఇస్తామని చెప్పారు. కండీషన్లో లేని అన్న క్యాంటీన్ల భవనాల మరమ్మతులు చేసేలా ఆదేశాలు జారీ చేశామని మంత్రి చెప్పారు. అన్న క్యాంటీన్ల టెండర్ ఎవరికి ఇవ్వాలనేదానిపై చర్చిస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్ లో కూడా నాణ్యమైన భోజనం పేదలకు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు.

# పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే రాజధాని నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ధ్వంసం, చోరీలపై చర్యలు తీసుకుంటాం. దీనిపై కమిటీ వేసి విచారణ జరిపిస్తాం" అని తెలిపారు.

**త్వరలోనే అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తాం..**

రాబోయే 21 రోజుల్లో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సమీక్ష అన్న క్యాంటీన్లపైనే చేసినట్టు చెప్పారు. భోజన సరఫరా బాధ్యతను అక్షయపాత్ర ఫౌండేషన్‌కు అప్పగించే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు చెప్పారు. గతంలో చేసుకున్న ఒప్పందం, జీవోలను పరిశీలిస్తున్నామన్నారు. మూడు వారాల్లో ప్రారంభానికి సిద్ధమని ఫౌండేషన్ తెలిపిందన్నారు. అన్న క్యాంటీన్లలో గత ప్రభుత్వం సచివాలయాలు ఏర్పాటు చేసిందని, సచివాలయాలను ఇతర భవనాల్లోకి మార్చాలని ఆదేశించామన్నారు. గతంలో మాదిరిగానే రూ.5కే అల్పాహారం, భోజనం అందిస్తామన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన స్థానిక నేతలు, రాజధాని ఐకాస సభ్యులు పువ్వాడ సుధాకర్‌తో సమావేశమయ్యారు. రాజధానిలో గడిచిన ఐదేళ్లుగా కొందరు వ్యక్తులు ఇష్టం వచ్చినట్టు దోపిడీకి పాల్పడ్డారని మంత్రి అన్నారు. దీనిపై ఒక కమిటీని నియమిస్తామని, నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు.

# కేన్సర్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని 18 సంవత్సరాలలోపు విద్యార్థులు అందరికీ స్క్రీనింగ్ చేసే ఫైల్ పై మరో సంతకం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో యువత పెద్ద ఎత్తున గంజాయి, డ్రగ్స్ వినియోగిస్తూ వాటికి బానిసలు అవుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయని, ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా డ్రగ్స్ కు బానిసలు అయిన యువతలో మార్పుతెచ్చేందుకు డిఅడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.అత్యంత ప్రధాన మైన ఆరోగ్య రంగాన్ని గత ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసిందన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ తో పాటు పలు కేంద్ర ప్రాయోజిక పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎటు వంటి వాటా ఇవ్వకుండా వచ్చిన నిధులను కూడా దారి మళ్లించడం జరిగిందని ఆయన విమర్శించారు. ఈ విషయంలో కోర్టులు మొట్టికాయలు మొట్టినా, కేంద్రం పెనాల్టీ వేసిని గత ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్య దోరణిలో వ్యవహరించిందన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని నీరుగార్చే విధంగా అమలు పర్చారన్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకోకుండా అనుబంధ ఆసుపత్రులను అభివృద్ధి పర్చకుండా, మౌలిక వసతులు కల్పించ కుండా తొందరపాటు చర్యగా రాష్ట్రంలో వైద్య కళాశా లను మంజూరు చేయడం జరిగిందన్నారు. కేంద్రం లోనూ, రాష్ట్రం లోనూ ఎంతో చిత్తశుద్ధి, జవాబుదారీ తనంతో పనిచేసే ప్రభుత్వాలు వచ్చాయని, ప్రజల మనోభావాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రభుత్వాలు పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధికి తద్వారా దేశాభివృద్ధి శక్తి వంచ లేకుండా కృషిచేస్తాయని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

**బాధ్యతలు చేపట్టిన సత్యకుమార్ యాదవ్**

ఆదివారం ఉదయం 10.20 గంటల సమయంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖ మంత్రిగా సత్యకుమార్ యాదవ్ బాధ్యతలు చేపట్టారు. అమరావతి సచివాలయం ఐదో బ్లాక్ మొదటి అంతస్తులో ఆయనకు కేటాయించిన ఛాంబరులో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఎంతో ఘనంగా రాష్ట్ర మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. మంత్రిగా భాధ్యతలు చేపట్టేందుకు సతీసమేతంగా రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన ఆయనకు వేదపండితులు పూర్ణకుంభంతోను అధికారులు పుష్పగుచ్ఛాలతోను ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖ స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా.పద్మావతి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.నరశింహారావు, ఏపి ఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర రెడ్డి, ఆరోగ్యశ్రీ ట్రస్టు సి.ఇ.ఓ. లక్ష్మీషా, ఆరోగ్య విశ్వవిద్యాలయం వి.సి. బాబ్జీ, రిజిస్ట్రారు రాధికా రెడ్డి తదితరులతో పాటు పలువురు అధికారులు, అనధికారులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

# డ్యూటీ ఎక్కిన మనోహర్ - రేషన్ నిలిపివేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అవును.. తాజాగా మంత్రి నాదెండ్ల మనోహర్ తెనాలిలోని నిల్వ గోదాములను తనిఖీ చేయించారు. ఏపీలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన సంగతి తెలిసిందే. ఇందులో భాగా.. పౌరసరఫరాల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాదెండ్ల మనోహర్ డ్యూటీ ఎక్కేశారు. ఇందులో భాగంగా.. రాష్ట్ర, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రిగా సొంత నియోజకవర్గం తెనాలిలో ఆదివారం నిల్వ గోదాములను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తెరపైకి వచ్చిన కొన్ని విషయాలపై ఆయన సీరియస్ గా రియాక్ట్ అయ్యారు. అవును.. తాజాగా మంత్రి నాదెండ్ల మనోహర్ తెనాలిలోని నిల్వ గోదాములను తనిఖీ చేయించారు. ఈ క్రమంలో అక్కడ నిర్దేశిత పరిమాణం కంటే తూకం తక్కువగా ఉన్నట్లు గమనించారని తెలుస్తుంది. ఇందులో భాగంగా... రేషన్ లో పేదలకు ఇచ్చే పంచదార, అంగన్ వాడీలకు ఇచ్చే కందిపప్పు, నూనె.. మొదలైన ప్యాకెట్ లలో ఒక్కో ప్యాకెట్ కూ 50-100 గ్రాములు తక్కువ బరువే ఉందని తేలిందని తెలుస్తుంది. ఈ నేపథ్యంలో తెనాలితో పాటు మంగళగిరిలోనూ తనిఖీ చేయించారు మంత్రి నాదెండ్ల. అయితే... అక్కడ కూడా పరిస్థితి అలానే ఉందని తెలిసిందని తెలుస్తుంది. దీంతో.. రాష్ట్రవ్యాప్తంగా కందిపప్పు, పంచదార, నూనె తదితర ప్యాకెట్ల పంపిణీ నిలిపేయాలని ఆయన ఆదేశించారు. ఇదే సమయంలో వారం రోజుల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. అయితే.. ఈ విషయంలో అధికారుల నుంచి సరైన సమాధానం రాలేదని తెలుస్తుంది. ఈ వ్యవహారాలపై మనోహర్ సీరియస్ అయినట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా... రాష్ట్రంలో పౌరసరఫరాలశాఖ ద్వారా పేదలకు ఇచ్చే రేషన్ నుంచి అంగన్ వాడీ, హాస్టల్స్ కు సరఫరా చేసే నిత్యావసరాల సరుకులో భారీ ఎత్తున దోపిడీ జరుగుతోందని.. తూకంతో పాటు ధరల్లోనూ వ్యత్యాసం ఉంటోందని.. ఇదంతా అధికారులకు తెలిసే జరిగిందనే చర్చ మొదలైందని అంటున్నారు. ఈ క్రమంలోనే పామోలిన్, కందిపప్పు సరఫరాల్లోనే సుమారు రూ.200 కోట్లకు పైగా దోపిడీ జరిగిందని అంటున్నారు. దీంతో... గడిచిన ఐదేళ్లలో పౌరసరఫరాల శాఖలో వందల కోట్ల రూపాయల కుంభకోణాలు చోటుచేసుకున్నాయని.. వీటన్నింటిపైనా కొత్త ప్రభుత్వం విచారణ చేయిస్తే.. మరెన్నో వాస్తవాలు బయటకొస్తాయని అంటున్నారని తెలుస్తుంది.



# ప్రజలకు సుపరిపాలన అందించడమే ధ్యేయం

**ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్**



**పెదకాకాని మేజర్ న్యూస్ :** తమపై ప్రగాఢమైన విశ్వాసంతో తమకు ఇంతటి ఘనవిజయాన్ని చేకూర్చిన ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యమని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు 2024 సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గెలుపు కోసం ఎన్నికలకు ముందు తక్కెళ్ళపాడు గ్రామ ప్రజలు మొక్కుకున్న మొక్కుబడులను నరేంద్ర కుమార్ స్థానిక ప్రజలతో కలిసి శాస్త్రోక్తంగా తీర్చుకున్నారు. ఆదివారం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో వేంచేసి ఉన్న అద్దెమ్మ తల్లి దేవస్థానం శివాలయం చౌడేశ్వరి అమ్మ వారి దేవస్థానంలో తమ మొక్కుబడులను తీసుకున్నారు. ప్రతి ఆలయంలో కొన్ని వందల కొబ్బరికాయలు కొట్టి ప్రజలు తమ మొక్కుబడులను భక్తిశ్రద్ధలతో తీర్చుకున్నారు. ఎన్నికల్లో గెలిచి తొలిసారి తమ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌కు తక్కెళ్ళపాడు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు గ్రామంలోని ప్రజలను పార్టీ అభిమానులను ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ ఆప్యాయంగా పలకరిస్తూ వారితో సెల్ఫీలు దిగుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం-జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తక్కెళ్ళపాడు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ వ్యాఖ్యలపై కృతజ్ఞతలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఇటీవల పవన్ కళ్యాణ్ కట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మాట్లాడిన వ్యాఖ్యలు సంతోషంగా ఉందని తెనాలి ఎన్ హెచ్‌ఎం ఉద్యోగులు పేర్కొన్నారు.ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని మనోహర్ ని కోరారు.కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు సంతోషంగా ఉన్నాయని తెలిపారు.మంత్రి మనోహర్‌ని కలిసిన వారిలో తెనాలి టీబీ సూపర్వైజర్ డాక్టర్ రవి కుమార్ తదితరులు ఉన్నారు.

# నవ్వుల్లో ముంచెత్తిన హాస్యవల్లరి



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గుంటూరు హ్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో 114వ హాస్యవల్లరి సందర్భంగా ఆదివారం ప్రదర్శించిన హాస్యవల్లరి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తొలుత ఆలయ కమిటి సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి షేక్ లాల్ వజీర్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నటీనటులు పి. రమేష్, ఎ. నాగజ్యోతి, ప్రొఫెసర్ జె. కిశోర్‌బాబు, డాక్టర్ కె. కళాధర్, పి. మంగయ్య, మధువని, డాక్టర్ బి.బి. అప్పారావు, డాక్టర్ కె. కృష్ణప్రసాద్, డాక్టర్ యం. రాజేంద్రప్రసాద్, డాక్టర్. ఎన్.వి.కె. ప్రసాద్ తదితరులు ఎన్నికల్లో ఎన్ని కలలో, చిరు సన్మానం, ఇదెక్కడి గొడవే తదితర లఘు హాస్యనాటికలను ప్రదర్శించారు.

# ఆత్మకూరు జంక్షన్, వి జె కాలేజ్ వద్ద ట్రాఫిక్ క్లియర్

**రోడ్డుకి ఇరువైపులా బండ్లు పెట్టి ట్రాఫిక్ అంతరాయం కలిగించవద్దు**
**రూరల్ సీఐ, హెచ్చరిక**



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** మంగళగిరి నగర పరిధిలోని వి జె జూనియర్ కళాశాల వద్ద, ఆత్మకూరు జంక్షన్ వద్ద ట్రాఫిక్ అంతరాయం కలగకుండా మంగళగిరి రూరల్ సిఐ, ఎస్ఐ, జి వెంకటరావు, జె క్రాంతి కిరణ్ రోడ్డుకి ఇరువైపులు ఉన్న తోపుడు బండ్లు, టిఫిన్,కూరగాయలు,బండ్లు దూరంగా జరిపించారు.ఆదివారం సాయంత్రం రూరల్ సీఐ జి వెంకటరావు ఎస్సై ,క్రాంతి కిరణ్ తమ సిబ్బందితో ట్రాఫిక్ అంతరాయం గా ఉన్న తోపుడు బండ్లు,టిఫిన్,కూరగాయల బండ్లను ఇతర వాహనాలను రోడ్డుకు దూరంగా పెట్టుకోమని చెప్పారు.ప్రత్యేకించి సీఐ రోడ్డుకి ఇరువైపులా ఉన్న తోపుడు బండ్లు ఇతర కూరగాయలు అమ్ముకునే వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇక్కడ ట్రాఫిక్ అంతరాయం కలిగించవద్దని బండ్లు పెట్టి వచ్చే వాహనాలకు, కాలినడక వారికి, ఇబ్బందిగా ఉన్నందున రోడ్డుకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. అదేవిధంగా వి జె కళాశాల వద్ద తోపుడు బండ్లు , వాహనాలు నిలపవద్దని సీఐ తెలియజేశారు.నిత్యం ఆత్మకూరు జంక్షన్ కు వచ్చే వాహనాలతో పాటు కాలినడకన వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా చూడాలని రూరల్ సీఐ జి వెంకట్రావు ,ఎస్సై జె క్రాంతి కిరణ్ తోపుడు, టిఫిన్, కూరగాయల బండ్లు వారికి తెలియజేశారు.

# మూడు వారాల్లో అన్నా క్యాంటీన్లను పునరుద్ధరిస్తాం

## పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**తుళ్లూరు మేజర్ న్యూస్ :** నిరుపేదలకు కేవలం రూ.5/- లకే ఉదయం టిఫిను, రూ.5/- లకే మధ్యాహ్న భోజనం మరియు రూ.5/- లకే రాత్రికి భోజనం అందజేసే అన్నా క్యాంటీన్లను మూడు వారాల్లో పునరుద్ధరిస్తామని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. వెగలపూడి రాష్ట్ర సచివాలయంలో ఆదివారం ఉదయం మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపై మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారిగా చేసిన ఐదు సంతకాల్లో అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ ఫైల్ కూడా ఉందన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో 203 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినప్పటికీ 184 క్యాంటీన్లను ప్రారంభించగా మిగిలిన 19 క్యాంటీన్లు నిర్మాణ దశలో



ఉండిపోవడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ కేంద్రాల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిరుపేదలకు కేవలం రూ.5/- లకే ఉదయం టిఫిను, రూ.5/- లకే మధ్యాహ్న భోజనం మరియు రూ.5/- లకే రాత్రికి భోజనం అందజేసే అన్నా క్యాంటీన్ల వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. అయితే నిర్వీర్యం అయిపోయిన అన్నా క్యాంటీను పునరుద్దరించేందుకు అవసరమైన మరామత్తులు చేసేందుకు అంచనాలను రెండు మూడు రోజుల్లో అందజేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. గతంలో అన్నా క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను ఇస్కాన్ ఆధ్యాత్మిక సంస్థకు అప్పగించడం జరిగిందని, మూడు పూట్లా ఆహారం అందజేసేందుకు రోజుకు రూ.73/- లను చార్జి చేయడం జరిగిందన్నారు. అయితే అన్నా క్యాంటీన్ల ద్వారా రోజుకి కేవలం రూ.15/- లకే మూడు పూట్లా ఆహారం అందజేస్తూ మిగిలిన రూ.58/- లను రాయితీగా ప్రభుత్వమే భరించడం జరిగిందన్నారు. రోజుకి 2.25 లక్షల మంది అన్నా క్యాంటీన్ల ద్వారా భోజనం చేసే వారని, తమ హయాంలో మొత్తం మీద 4 కోట్ల 60 లక్షల 31 వేల 600 ప్లేట్ల భోజన్నాన్ని అన్నా క్యాంటీన్ల ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. తొలుత మున్సిపల్ ప్రాంతాల్లో ఈ అన్నా క్యాంటీన్లు పెట్టడం జరిగిందని, ఆ క్యాంటీన్లకు ప్రజల ఆధరణ ఎంతగానో ఉండటాన్ని గమనించిన చాలా మంది శాసన సభ్యులు గ్రామీణ ప్రాంతాలో కూడా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని అప్పటి ముఖ్యమంత్రిని కోరగా, గ్రామీణ ప్రాంతాలకు కూడా మరో 150 అన్నా క్యాంటీన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున ప్రజల ఆధర ణను పొందిన అన్నా క్యాంటీన్లను మళ్లీ పునరుద్దరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆమోదంతో త్వరలోనే చర్యలు చేపట్టనున్న ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు మండల మాజీ తెలుగుదేశం ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ కిరణ్ కుమార్ టిడిపి సీనియర్ నేతలు ఉప్పలపాటి సాంబశివరావు పాలకాయల గోపాలరావు జొన్నలగడ్డ వినయ్ బెల్లంకొండ నరసింహారావు అమరావతి రైతులు జేఏసీ నేతలు పాల్గొన్నారు.








# "కూటమి విజయం" మొక్కు చెల్లించిన జనసైనికులు

నూజెండ్ల, మేజర్‌న్యూస్

నూజెండ్ల గ్రామంలో కూటమి విజయం సాధించిన సందర్భంగా మరియు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన సందర్భంగా నూజెండ్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న 4 పాదులకి ఐదు బిందెలు నీళ్లతో పూజా కార్యక్రమం చేయడం జరిగింది. తదనంతరం నూజెండ్ల గ్రామంలో ఉన్న శ్రీ రామయోగయ్య స్వామి దేవస్థానంలో 108 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కొంజేటి నాగ శ్రీను రాయల్, జనసేన పార్టీ నాయకులు నూజెండ్ల మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి రజబాబు, తిరుమల శెట్టి నవీన్, సాంబయ్య, చాగంటి కోటేశ్వరరావు, మేదరమెట్ల వెంకటరావు, మేదరమెట్ల చిన్న ఏగయ్య, రామిశెట్టి హనుమంతు, అరిగెల కుమార్, భావన కరుణబాబు, మేదంమెట్ల రాజశేఖర్,రఘుపతి వీరాంజి, పసుపులేటి అనిల్, పసుపులేటి వేణుబాబు, దుళ్ళ శంకర్ మరియు టీడీపీ ముఖ్య నాయకులు లగడపాటి సూరిబాబు, బేతపూడి చిరంజీవి, యేండ్లూరి శ్రీను ,గంగినేని బ్రహ్మనాయుడు, నూజెండ్ల సర్పంచ్ వీర్ల వెంకటస్వామి మెదరమెట్ల చెంచారావు, గంగినేని బ్రహ్మయ్య, యేండ్లూరి వెంకట్రావు, మరియు మండల స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మాచర్ల నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల, మేజర్‌న్యూస్



మాచర్ల నియోజకవర్గం ప్రజలకు ముస్లిం సోదరులకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించా లని,త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు





పెదకూరపాడు, మేజర్‌న్యూస్

సమతా, మమతల సమ్మిళితాన్ని చాటి చెప్పే బక్రీద్ పర్వదిన సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. త్యాగానికి ప్రతీకగా నిలిచిన ఈ వేడుకను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాము. సన్మార్గంలో నడిపించే పవిత్ర ఖురాన్ అందించిన సూత్రాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరుతూ మహత్తరమైన త్యాగం నుండి ఆవిష్కృతమైన బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకోవాలని పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే శంకర్రావు కోరారు.

# అమరావతిలోని టైలరింగ్ శిక్షణ కార్యాలయం

అమరావతి, మేజర్‌న్యూస్



అమరావతి పరిసర గ్రామ ప్రాంతాలలోని మహిళలకు మంచి ఆదాయ అవకాశంలో టైలరింగ్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలోపు వయసు కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్ర అనుబంధ సంస్థ అయినా జనచైతన్య సమితి ఆధ్వర్యంలో అమరావతిలోని శ్రీనివాస్ థియేటర్ పక్కనే ఉన్న జన చైతన్య సమితి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రంలో టైలరింగ్ లో ఈ ఉచిత శిక్షణా తరగతులు జరుగుతున్నాయని వివరించారు. శిక్షణా కాలం పూర్తి చేసుకున్న మహిళలకు ప్రభుత్వ గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అమరావతి,పెదకూరపాడు, తుళ్లూరు, తాడికొండ, అచ్చంపేట, క్రోసూరు మండలాలతో పాటు ఇతర ప్రాంతాలకు చెంది ఆసక్తి కలిగిన మహిళలు మూడు పాస్పోర్ట్ ఫోటోలు, రేషన్ కార్డ్,ఆధార్ జిరాక్స్ కాపీలతో సంప్రదించాలని ఆయన కోరారు. వివరాలకు 8886777767, 9492271417,9492247893 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

# తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటిన వ్యక్తి రామోజీరావు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటిన వ్యక్తి అక్షర భీముడు రామోజీరావని చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఆదివారం పద్మ విభూషణ్,అక్షర శిల్పి ,డాక్టర్ చెరుకూరి రామోజీరావు సంతానసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షకులుగా తెలుగు సంస్కృతి పోషణకులుగా రామోజీరావు తెలుగు సమాజంపై శరగని ముద్రవేశారన్నారు. ఈసందర్భంగా ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు వెలితోటి అనిల్ కుమార్ మాట్లాడుతూ పాత్రికేయ రంగానికి గుర్తింపు తెచ్చిన రామోజీరావు ఐదు దశాబ్దాల పాటు తెలుగు జాతిని చైతన్య పరుస్తూ




తెలుగు భాషకు పట్టాభిషేకం చేస్తూ ముందుకు సాగారన్నారు. మహనీయుడని ఒకవ్యక్తి కాదని,ఓశక్తి అని వేలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, జన చైతన్య సమితి ప్రతినిధులు కొర్రపాటి వెంకటేశ్వర్లు,షేక్ లియాకత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు. తొలుత రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివారణ అర్పించారు.



## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసిన
# దుగ్గిరాల బాలికల పాఠశాల ఉపాధ్యాయుల బృందం

దుగ్గిరాల, మేజర్ న్యూస్ దుగ్గిరాల బాలికల పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఆదివారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. నీ కలిశారు. పాఠ శాల ఉత్తీర్ణత శాతం, మౌలిక వసతులు, పాఠశాలలోని విద్యార్థులకు సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయుల కొరత తదితర విషయాలను విద్యాశాఖ మంత్రి కి వివరించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసిన ఉపాధ్యాయుల బృందంలో పాఠశాల హెచ్ఎం శోభా దేవి , ఉపాధ్యాయులు ఉన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ మాజీ అధ్యక్షులు కొసరాజు సత్యనారాయణ మృతి



పొన్నూరు మేజర్ న్యూస్

రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు మాజీ అధ్యక్షులు కొసరాజు సత్యనారాయణ(82) ఆదివారం అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఆయన భౌతిక కాయ అంతిమయాత్ర సోమవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఆయన అల్లుడు అయినంపూడి శ్రీనివాసరావు తెలిపారు. ఆయన రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షునిగా ,సాయి సేవా సమితి అధ్యక్షునిగా తన సేవలను అందించారు. ఎల్లవేళలా తాము వచ్చేటప్పుడు ఏమీ తేలేదని పోయేటప్పుడు ఏమి తీసుకుపోమని చెప్పేసీనియర్ రోటేరియన్ కొసరాజు సత్యనారాయణ . నిర్మాణంలో ఉన్న రోటరీ క్లబ్ నూతన భవనానికి లక్షల విలువచేసే స్థలాన్ని ఉచితంగా అందజేయడం తోపాటు భవన నిర్మాణానికి సైతం ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది . ఆయన చేసిన సేవలు మరువరానివని పలువురుపేర్కొన్నారు . ఓ చిన్న పిల్లవాడిలా అందరిలో కలిసిపోయే కొసరాజు సత్యనారాయణ ను కోల్పోవడం రోటరీ కు తీరని లోటని పలువురు పేర్కొన్నారు .ఆయన భౌతికకాయానికి ఆదివారం నివాళులర్పించిన వారిలో రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు సెక్రటరీ బోడపాటి రామారావు సభ్యులు ఎన్ మేఘనాథ్ ,కే రామకృష్ణ ,తోట భాను , డాక్టర్ రవి రాకేష్ దేవ్ ,పాములపాటి రవీంద్రనాథ్ ,ఎంఎం ఖుద్దూస్, రెటీనావీరయ్య ,మహమ్మద్ జిలాని, బివి చౌదరి, ఎన్ బాలకృష్ణ, జి రాధాకృష్ణ కే రామచంద్రరావు తదితరులు ఉన్నారు. వీరితోపాటు పట్టణంలోని ప్రముఖులు ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

## చర్చిలో అన్నదానం



2024 సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వాన్ని స్థాపించినందుకు ఆదివారం గురజాల పట్టణంలోని బైబిల్ మిషన్ వారి సింధూర ప్రార్థన మందిరంలో పట్టణానికి చెందిన నవులూరి హనుమంతరావు దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 164 నియోజకవర్గాల్లో భారీ విజయం సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, గురజాల ఎమ్మెల్యేగా యరపతినేని శ్రీనివాసరావు భారీ మెజారిటీతో గెలవడంతో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా పరుగులు పెట్టాలని, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు కూటమి నేతలు కృషి చేయాలని సింధూర ప్రార్థనా మందిరం సంఘకాపరి రెవ. పి. సమర్పణరావు చేసిన ప్రత్యేక ప్రార్థనలు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

- గురజాల, మేజర్‌న్యూస్

## అలరించిన శాస్త్రీయ సంగీత కచేరి




స్థానిక లక్ష్మీపురం త్యాగరాజ స్వామి కళావేదికపై శ్రీ త్యాగరాజు సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన శాస్త్రీయ సంగీత కచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సంగీత విద్వాంసురాలు దేసిరాజు స్నిగ్ధ తమ గాత్ర ధారణలో పలువురు వాగ్గేయకారుల కీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు. వయోలిన్‌పై పెరవలి నందకుమార్, మృదంగంపై మల్లాది శివానంద యశస్వి వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి వల్లూరు కృష్ణకిషోరు, ఉపాధ్యక్షులు యస్. గిరిజాశంకర్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో కళాకారులను ఘనంగా సత్కరించారు.

- గుంటూరు (సాంస్కృతికం) మేజర్‌న్యూస్

## కాలినడకన బుగ్గ మల్లేశ్వర మల్లేశ్వర స్వామి దేవస్థానానికి టిడిపి మహిళలు

మాచవరం, మేజర్‌న్యూస్



మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బొడ్రాయి సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్దనుండి బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం వరకు కాలినడకన టిడిపి నాయకులు మహిళలు పాదయాత్ర నిర్వహించారు ఎన్నికలకు ముందు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గురజాలలో యరపతినేని శ్రీనివాసరావు అకండ మెజార్టీతో గెలవాలని అలా గెలిస్తే పాదయాత్ర చేసుకుంటూ మొర్జంపాడు నుండి బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానం వరకు కాలి నడకన పాదయాత్ర చేస్తామని తాము మొక్కుకున్నామని తమ కల నెరవేరిందని అందుకనే తమ మొక్కులు తీర్చుకునేందుకు మొర్జంపాడు నుండి బుగ్గ మల్లయ్య స్వామి దేవస్థానం వరకు నడుచుకుంటూ వెళ్లి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి కన్వీనర్ జీవీఆర్ చౌదరి టిడిపి నాయకులు శ్రీకాంత్ దున్న చెన్నయ్య చౌదరి,సైదయ్య మహిళా నాయకురాలు మాధవి టిడిపి నాయకులు కార్యకర్తలు చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## డాక్టర్ ప్రజ్ఞాచారికి బీజేఆర్ కమిటీ సత్కారం

తెనాలి, మేజర్‌న్యూస్



రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన సాహితీ రత్న డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారికి తెనాలి పట్టణానికి చెందిన ప్రముఖ సేవా సంస్థ బీజేఆర్ కమిటీ ఆదివారం సత్కరించింది. ఇటీవల తెలుగు సాంస్కృతిక సాహితీ సేవా సంస్థ ద్వారా హైదారాబాద్ లో గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భాన్ని, అలాగే ఏలూరు అంతర్జాతీయ పద్య కవి సమ్మేళనంలో స్వర్ణ కంకణ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞా చారిని సత్కరించు కోవటం మా బాధ్యతని అధ్యక్షులు మేకల సురేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీపి సుద్దపల్లి సుకుమార్,ఆంధ్ర ప్రదేశ్ యంఆఇఎస్ కమిటీ అధ్యక్షులు ఆదూరి వెంకట రత్నం, ప్రొఫెసర్ రత్నాకర్,మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు,తెదేపా నాయకులు సుద్దపల్లి నాగరాజు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి మన్యంలో
# దొంగల హల్చల్

రెంటచింతల, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన రెంటచింతల లోని ఇటీవల చోరీ జరిగింది పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం సంఘటన వివరాలిలా ఉన్నాయి. పరాశక్తి సిమెంటు పరిశ్రమ ఉద్యోగి శ్రీనివాసరాజు స్థానిక ఆంజనేయమాన్యం కాలనీలో ఉంటున్నాడు శుక్రవారం వైద్యశాల నిమిత్తం విజయవాడకు కుటుంబ సభ్యులు తో కలిసి వెళ్లాడు. ఇంటికి తిరిగి వచ్చాడు తాళం పగలకొట్టి బీరువాలో ఉన్న సుమారు రూ. 50వేలు విలువ కల్గిన (రూ. 20వేలు నగదు, 8గ్రాముల బంగారం, 200 గ్రాముల వెండి) చోరీకి గురైనట్లు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంజనేయులు తెలిపారు.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

## General Agreement on Tariffs and Trade (GATT)

**సుంకాలు మరియు వ్యాపారంపై సాధారణ ఒప్పందం (గాట్)**

**GATT అంటే ఏమిటి? :**

GATT అనగా టారిఫ్‌లు మరియు వాణిజ్యంపై సాధారణ ఒప్పందం. అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి తాత్కాలిక ఒప్పందంగా 1947లో రూపొందించబడింది.

**GATT ఎందుకు సృష్టించబడినది? :**

ప్రపంచ వాణిజ్యాన్ని నియంత్రించడానికి GATT జనవరి 1, 1948 నుండి తన విధులను నిర్వహిస్తోంది. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత వాణిజ్య సుంకాలు, కోటాలు మరియు సబ్సిడీలను తగ్గించడం లేదా తొలగించడం ద్వారా ఆర్థిక పునరుద్ధరణను పెంచడానికి ఇది సృష్టించబడింది.

**GATT చరిత్ర :**

ప్రపంచంలో 1930దశకంలో ఏర్పడిన మహా మాంద్యం సమయంలో అనేక దేశాల్లో అంతర్జాతీయ వ్యాపారం ప్రతికూల ప్రభావాన్ని చూపింది. ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థల రక్షణకోసం రకరకాల దిగుమతి సుంకాలను విధించారు. ఫలితంగా అంతర్జాతీయ వ్యాపారం వేగంగా తగ్గింది.

మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను చిన్నాభిన్నం చేసాయి. ఈ పరిస్థితిని చక్కదిద్ది ప్రపంచ దేశాల మధ్య సరళీకరణతో కూడుకున్న ప్రపంచ వ్యాపారం ఉండాలని అంతర్జాతీయ వర్తకానికి సుహృద్భావ వాతావరణం నెలకొల్పాలని అగ్రదేశాలు తలచాయి. 1944లో బ్రెటన్ ఉడ్స్‌లో జరిగిన సమా వేశం ఇందుకు తార్కాణం. ఈ ఆశయ సాధన కోసం ఐఎమ్ఎఫ్, ఐబిఆర్‌డి, ఐటిఓ వంటి సంస్థలను నెలకొల్పారు. ఐఎమ్ఎఫ్ మరియు ఐబిఆర్‌డి సంస్థల స్థాపన బ్రెటన్ ఉడ్స్‌లో జరగడం వలన ఈ రెండు సంస్థలను బ్రెటన్ వుడ్స్ కవలలు అంటారు.

1947-48 మధ్య కాలంలో క్యూబాలోని హవానా నగరంలో జరిగిన యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ & ఎంప్లాయ్‌మెంట్‌లో GATT మొదటిసారిగా చర్చించబడింది. అక్కడే అంతర్జాతీయ వాణిజ్యసంస్థ(ఐటిఓ)ను సృష్టించే ఆలోచన ప్రతిపాదించబడినది.

ఐటిఓను ఏర్పాటు చేసి 53 దేశాలు ఒప్పందంపై సంతకాలు చేసాయి. కానీ అమెరికా హవానా చార్టర్‌ను ఒప్పుకోలేదు. ఫలితంగా ఐటిఓ అమలులోనికి రాలేదు. అదే సమయంలో జెనీవాలో 1947, అక్టోబరు 30న 23 దేశాలు సుంకాలకి, వ్యాపార రాయితీలకి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేసాయి. ఫలితంగా సుంకాలు, వ్యాపారంపై సాధారణ ఒప్పందం GATT ఏర్పడింది. జనవరి 1, 1948 నుండి డిసెంబర్ 31, 1994 వరకు అమలు చేయబడింది. జనవరి 1, 1995 నుండి గాట్ స్థానంలో ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యుటిఓ ఏర్పడింది. GATT అనేది అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందం. ఇది 1947లో భారత్‌తో సహా 23 దేశాలచే సంతకం చేయబడింది మరియు జనవరి 1, 1948 నుండి అమలులోకి వచ్చింది. ఇది 8రౌండ్ల చర్చల ద్వారా శుద్ధి చేయబడింది. చివరకు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) ఏర్పాటుకు దారితీసింది. డబ్ల్యుటిఓ జనవరి 1, 1995న GATT స్థానంలో ఏర్పడింది.

GATT వస్తువుల వ్యాపారంపై దృష్టి సారించింది. సభ్యదేశాల మధ్య సుంకాలను తగ్గించడం మరియు కోటాలను తొలగించడం ద్వారా వాణిజ్యాన్ని సరళీ కరించడం దీని లక్ష్యం.

GATT ద్వారా జరిపిన వివిధ చర్చల ఫలితంగా పారిశ్రామిక వస్తువులపై సగటు సుంకాలను 40% నుండి (1947) 5% (1993)కి తగ్గించడం జరిగింది. ఇది ఆర్థిక ప్రపంచీకరణకు తొలి అడుగు.

GATT అనేది పశ్చిమ సైనిక కూటమి అయిన నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్(నాటో) కంటే ఒక సంవత్సరం ముందే స్థాపించబడినది. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత కొద్ది కాలానికే ప్రారంభమైన ప్రచ్ఛన్నయుద్ధంలో GATT ముఖ్యమైన పాత్ర పోషించింది.

బహుపాక్షిక ఒప్పందాల ద్వారా వాణిజ్యాన్ని సరళీకరించడం ద్వారా యుఎస్ నేతృత్వంలోని పెట్టుబడిదారీ పశ్చిమ దేశాలకు తన ప్రభావాన్ని విస్తరించడానికి ఇది సహాయపడింది.

**GATT సభ్యులు :**

GATT అమలులోకి రాకముందే 1947లో జెనీవాలో 23 దేశాలు సంతకం చేసాయి. వాటి వివరాలు కింది విధంగా ఉన్నాయి.

1. ఆస్ట్రేలియా 2. బెల్జియం
3. బ్రెజిల్ 4. బర్మా
5. కెనడా 6. సిలోన్ (శ్రీలంక)
7. చిలి 8. చైనా
9. క్యూబా 10. చెకోస్లోవేకియా
11. ఫ్రాన్స్ 12. భారతదేశం
13. లెబనాన్ 14. లక్సెంబర్గ్
15. నెదర్లాండ్స్ 16. న్యూజిలాండ్
17. నార్వే 18. పాకిస్తాన్
19. దక్షిణ రొడేషియా 20. సిరియా
21. దక్షిణ ఆఫ్రికా 22. యునైటెడ్ కింగ్‌డమ్
23. అమెరికా సంయుక్త రాష్ట్రాలు

గాట్‌పై సంతకం చేసిన ప్రభుత్వాలను అధికారికంగా గాట్ కాంట్రాక్ట్ పార్టీలు అని పిలుస్తారు. 1994నాటికి 128 దేశాలు గాట్‌పై సంతకాలు చేసాయి. గాట్ ప్రధాన కార్యాలయం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉంది. గాట్‌నే రిచ్‌మెన్ క్లబ్ అని కూడా పిలుస్తారు.

**GATT సమావేశాలు :**

1947 నుండి 1993 వరకు ఎనిమిదిసార్లు గాట్ సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. మొదటిరౌండ్ 1947 జెనీవాలో జరిగింది. 23 దేశాలు పాల్గొన్నాయి. GATT స్థాపనకు దారితీసిన రౌండే మొదటి రౌండ్.
2. రెండవ రౌండ్ 1949లో ఫ్రాన్స్‌లోని అన్నెసీలో జరిగింది. 34దేశాలు పాల్గొన్నాయి.
3. మూడవరౌండ్ టార్క్వే 1950-51లో, నాల్గవరౌండ్ జెనీవా 1956లో, 5వ రౌండ్ 1960-61లో జెనీవాలో జరిగింది. దీనినే డల్లాన్ రౌండ్ అంటారు. 6వ రౌండ్ (కెన్నెడీ రౌండ్) 1964-67 జెనీవాలో 7వ రౌండ్ (టోక్యో రౌండ్) 1973-79 జెనీవాలో జరిగింది.
4. 8వ రౌండ్ 20 సెప్టెంబరు 1986న ఉరుగ్వేలోని ఉంటాడెల్ ఎస్టే లో ప్రారంభమైనది. మరియు 15 ఏప్రిల్ 1994న మొరాకోలోని మర్రకేష్‌లో అధికారికంగా ముగిసింది. 123 దేశాలు ఈ సమావేశంలో పాల్గొన్నాయి.

మొదటి ఆరు సమావేశాల్లో సుంకాల తగ్గింపుపై చర్చించడం జరిగింది ఏడవ సమావేశం సుంకేతర అంశాలపై చర్చించింది. ఎనిమిదవ సమావేశం గత సమావేశాల కంటే పూర్తిగా భిన్నమైనది. దీనిలో అనేక కొత్త అంశాలు పరిశీలనకు వచ్చాయి. ఈ సమావేశాన్నే ఉరుగ్వే రౌండ్ అని అంటారు. ఈ సమావేశంలోనే ప్రపంచ వర్తక సంస్థ (డబ్ల్యుటిఓ) స్థాపనకు శ్రీకారం చుట్టబడింది.

**డంకెల్ ప్రతిపాదనలు :** ఉరుగ్వే రౌండ్ 20 సెప్టెంబరు 1986లో ప్రారంభమైనది. ఈ సమావేశంలో సభ్యదేశాల మధ్య తలెత్తిన వివిధ రకాల అభిప్రాయాలను క్రోడీకరించి, అప్పటి గాట్ డైరెక్టర్ జనరల్ ఆర్థర్ డంకెల్ ఒక విస్తృతమైన డాక్యుమెంట్‌ను రూపొందించారు. దీనినే డంకెల్ ప్రతిపాదనలు అంటారు.

**డంకెల్ ప్రతిపాదనలో పొందుపరచిన కొన్ని ముఖ్యమైన అంశాలు:** సుంకాలు, సుంకేతర అంశాలు, వస్త్ర పరిశ్రమ, వ్యవసాయం, సబ్సిడీలు, బహుళవర్తక ఒప్పందాలు, వ్యాపార సంబంధిత మేథో సంపత్తి హక్కులు, వర్తక సేవల్లో సాధారణ ఒప్పందం మొదలైనవి.

**ప్రపంచ వర్తక సంస్థ (వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్-డబ్ల్యుటిఓ) :** 15, ఏప్రిల్ 1994లో మొరాకో దేశంలోని మర్రకేష్ నగరంలో భారతదేశంతో సహా 117 గ్యాట్ సభ్యదేశాలు డంకెల్ ప్రతిపాదనలను ఆమోదిస్తూ డబ్ల్యు.టి.ఓ.ను ఏర్పాటు చేయాలని సూచించాయి. జనవరి 1, 1995లో భారత్‌తో సహా 128 సభ్యదేశాలతో.

ఉరుగ్వే సమావేశంలో ఒప్పందం చేసుకున్న మొత్తం అంశాలు 14. వీటిని ప్రతి సభ్యదేశం తప్పకుండా ఒప్పుకొని పాటించాల్సి ఉంటుంది. మొదటి భాగంలో ఈ క్రింది 14 అంశాలను చేర్చారు. అవి

1. సుంకాలు 2. సుంకేతర చర్యలు
3. భౌగోళిక ఉత్పత్తులు
4. జాతీయ వనరుల ఆధారిత వస్తువులు
5. జౌళి, వస్త్రాలు
6. వ్యవసాయం
7. రక్షించే అంశాలు
8. సబ్సిడీలు
9. గాట్ యొక్క ప్రకరణలు
10. తగాదాల పరిష్కారం
11. బహుళ వ్యాపార ఒప్పందాల నిర్వహణ
12. మేథో సంపత్తి హక్కులు
13. వ్యాపార సంబంధిత పెట్టుబడి కొలమానాలు
14. గాట్ విధులు

రెండవ భాగంలో సేవారంగంలో వ్యాపారాన్ని ప్రవేశపెట్టి పైన తెల్పిన 14 అంశాలను 7 అంశాలుగా పునర్వర్గీకరించారు. అవి

1. మార్కెట్ అవకాశాలు
2. వ్యవసాయం
3. టెక్స్‌టైల్స్
4. వ్యాపార సంబంధిత మేథాసంపత్తి హక్కులు
5. వ్యాపార సంబంధిత పెట్టుబడి కొలమానాలు
6. సేవల వ్యాపారం
7. సంస్థాపరమైన అంశాలు

**ప్రపంచ వర్తక సంస్థ (వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్-డబ్ల్యు.టి.ఓ.)** - 15, ఏప్రిల్ 1994లో మొరాకో దేశంలోని మర్రకేష్ నగరంలో భారతదేశంతో సహా 117 గ్యాట్ సభ్యదేశాలు డంకెల్ ప్రతిపాదనలను ఆమోదిస్తూ డబ్ల్యు.టి.ఓ.ను ఏర్పాటు చేయాలని సూచించాయి.

భారతదేశం ఈ ఒప్పందంపై ఏప్రిల్ 15, 1994న సంతకం చేసింది.

జనవరి 1, 1995లో భారత్‌తో సహా 128 సభ్యదేశాలతో డబ్ల్యుటిఓ ఆవిర్భవించింది. డబ్ల్యుటిఓ ప్రధాన కార్యాలయం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉన్నది.

డబ్ల్యుటిఓ నిబంధనలు శాశ్వతమైన రూపంలో సంపూర్ణంగా ఉండే ఒక చట్టబద్ధమైన మరియు అధికారిక సంస్థ.

2009 నాటికి 153దేశాలు డబ్ల్యుటిఓ సభ్య దేశాలుగా ఉన్నాయి. 14 జులై 2016లో 163వ దేశంగా లైబీరియా, 29 జులై 2016న 164వ సభ్యదేశంగా ఆఫ్ఘనిస్తాన్ చేరినవి. 26 ఫిబ్రవరి 2024న అబుదాబిలో జరిగిన 13వ మంత్రివర్గ సమావేశంలో కొమురోస్ మరియు తైమూర్ లెస్టే 165వ సభ్యులుగా ఆమోదించబడ్డాయి.

**లక్ష్యాలు :**

1. సభ్యదేశాల్లో జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు వ్యాపారాన్ని నిజ ఆదాయాన్ని అధికం చేయడం, ప్రపంచ వనరులను అభిలషణీయంగా వాడడం.
2. బహుసాధక వాణిజ్య వ్యవస్థను అభివృద్ధి చేయడం.
3. టారిఫ్ మరియు నాన్ టారిఫ్ ప్రతిబంధకాలను తొలగించడం.
4. అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలలో వివక్షతలను తొలగించడం.
5. వాణిజ్య విధానాలు, పర్యావరణ విధానాలు మరియు సుస్థిర అభివృద్ధి మధ్య సమన్వయం చేయడం.
6. నిర్ణయం తీసుకునే పద్ధతుల స్పష్టతను మెరుగు పరచడం, వాణిజ్య వివాదాలను పరిష్కరించడం.

**డబ్ల్యుటిఓ-విధులు:**

డబ్ల్యుటిఓ విధానాలు వివక్షరహితం, పరస్పరం అమలుచేయదగిన కట్టుబాట్లు, పారదర్శకత మరియు భద్రత విలువలు అనే ఐదు సూత్రాలపై నిర్మించబడ్డాయి.

1. ప్రపంచదేశాల మధ్య స్వేచ్ఛగా వర్తక వ్యవహారాలు జరిగేలా చూడడం.
2. బహుళ వ్యాపార ఒప్పందాలు, ద్వైపాక్షిక ఒప్పందాలు, సంస్థ ఆశయాలు, పరిపాలన మొదలైనవాటి అమలు కోసం సౌకర్యాలను కల్పించడం.
3. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాంకేతిక సహాయం మరియు శిక్షణ అందించడం.
4. బహుళ వ్యాపార చర్చలకు వేదికగా పనిచేయడం.
5. వర్తక ఒప్పంద తగాదాల పరిష్కారానికి కృషి చేయడం.
6. ప్రపంచ ఆర్థిక విధానాల రూపకల్పనలో ప్రపంచ బ్యాంకుకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి మరియు వాటి అనుబంధ సంస్థలకు డబ్ల్యుటిఓ సహకరిస్తుంది.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.



## మంత్రి సత్యకుమార్‌ను అభినందించిన చుండూరు ఉమా

దుగ్గిరాల,మేజర్‌న్యూస్: ఎన్‌డిఏ ఉమ్మడి అభ్యర్థి ధర్మవరం శాసనసభ్యులు మంత్రి సత్యకుమార్ ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గుంటూరు జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు అభినందించారు. రాష్ట్ర సచివాలయంలో ఐదో బ్లాక్ నందు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులుగా బాధ్యతలు స్వీకరించిన సత్య కుమార్‌కు చుండూరు ఉమామహేశ్వరరావు పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు.

## చండీహోమం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్‌న్యూస్: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం దశ పాపహరం సందర్భంగా విశ్వశాంతిని కాంక్షిస్తూ చండీహోమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులచే 9మంది వేదపండితుల నిర్వహణలో గణపతి స్వామికి, శివలింగానికి, నవగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు, లక్ష్మీగణపతి, చండీ, రుద్ర హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫర్నీచర్ దొంగ జగన్‌పై 409 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలి

-డిమాండ్ చేసిన టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ

-నాడు విషప్రచారంతో కోడెలను బలితీసుకున్న వైసీపీ ప్రభుత్వం...

- ఇప్పుడేం సమాధానం చెబుతారు?



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత ఐదేళ్లుగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా నిధులు దుర్వినియోగం చేయడంతో పాటు... తన సొంతింటికి సైతం ప్రభుత్వ ఖజానా నుంచే విలువైన ఫర్నీచర్ కొనుగోలు చేశారని, అధికారం కోల్పోయినప్పటికి వాటిని ప్రభుత్వానికి సరెండర్ చేయకుండా వాడుకుంటున్న జగన్‌పై చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు. ఫర్నీచర్ విషయంలో గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావుపై అసత్య ఆరోపణలు చేసిన వైసీపీ నేతలు... ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు. కోడెల శివప్రసాదరావు తప్పు చేసి చనిపోలేదని, వైసీపీ నేతల వేధింపులకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. కోడెలది ఆత్మహత్య కాదని... వైసీపీ నేతలు చేసిన హత్య అని మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆదివారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... జగన్ తన ఇంట్లో మంచం, కుర్చీలు కూడా ప్రభుత్వ డబ్బుతో కొనుగోలు చేయడం దారుణమన్నారు. నాడు లక్ష రూపాయలు విలువ చేసే ఫర్నీచర్‌ను కోడెల శివప్రసాదరావు దొంగిలించారని ఆయనపై తప్పుడు కేసులు పెట్టి మానసికంగా హింసించి హతమార్చారని మండి పడ్డారు. 2019 ఆగస్టు 7, 20వ తేదిల్లో అప్పటి అసెంబ్లీ కార్యదర్శికి, స్పీకర్ తమ్మినేని సీతారామ్‌కు తన ఇంటి నుండి ఫర్నీచర్ తీసుకెళ్లాలని కోడెల శివప్రసాదరావు రెండుసార్లు లేఖలు రాసినా... వాటిని వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకులేదన్నారు. తన దగ్గరున్న ఫర్నీచర్‌ను వెంటనే తీసుకెళ్లాలని, లేదంటే వాటి విలువ చెప్తే డబ్బులు చెల్లిస్తానని నాడు కోడెల శివప్రసాదరావు కోరినప్పటికి వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా 409 సెక్షన్ అంటే పదేళ్ల శిక్ష పడే సెక్షన్ కింద కేసులు నమోదు చేయడం నిజం కాదా? ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్, లోటస్‌పాండ్ ఇళ్లలో రాజభోగాలు అనుభవించడానికి గడిచిన ఐదేళ్లలో జగన్ సుమారు రూ.50 కోట్లకుపై ప్రజాధనం ఖర్చు చేశారని.... ఇప్పుడు జగన్‌పై కూడా 409 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలన్నారు. సీఎంవో ఖాతా నుంచి కొనుగోలు చేసిన ఫర్నీచర్, ఇతర వసతులను తన నివాసంలో అమర్చుకున్న జగన్... ఆ ఫర్నీచర్‌ను తిరిగి అప్పగిస్తానని ఇప్పటి వరకు ప్రభుత్వానికి లేఖ రాయలేదన్నారు. ఎన్నో సంక్షోభాలను ఎదిరించి నిలబడ్డ పులిలాంటి నేతను ఘోరంగా అవమానించారని, వ్యక్తిగత కక్షతో కోడెల కుటుంబాన్ని నాడు వైసీపీ ప్రభుత్వం టార్గెట్ చేసిందన్నారు. దీనికి పూర్తి బాధ్యత నాటి సీఎం జగన్మోహన్‌రెడ్డిదేనని... ఫర్నీచర్ విషయంలో కోడెల తరహా కేసును జగన్‌పై పెట్టాలని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు. సొంత తల్లి, చెల్లి సైతం జగన్‌కు వ్యక్తిత్వం లేదని పలుమార్లు చెప్పారని, ఏమాత్రం నైతికత ఉన్నా ప్రభుత్వ ఖజానాతో కొనుగోలు చేసిన ఫర్నీచర్‌ను ప్రభుత్వానికి అప్పగించాలన్నారు.

# పేదల పెద్దకొడుకు చంద్రబాబు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి పేదవాడి ఇంటి పెద్దకొడుకుగా చంద్రబాబునాయుడు నిలిచి పోయారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో సామాజిక పెన్షలు, వివిధ వర్గాల ప్రజల పెన్షనల పెంపును హర్షిస్తూ... ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో పెన్షన్ దారులతో కలిసి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం నిర్వహించి, స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... పేద వర్గాలకు ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్ మొత్తం రూ.మూడు వేల నుంచి రూ.నాలుగు వేలకు పెంచారు. వచ్చే నెల ఒకటో తేదీన పెంచిన సొమ్ము నాలుగు వేలు అందుకుంటామని వృద్దులు సంతోషంతో చెబుతున్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు రూ.రెండు వేలు ఉన్న పింఛన్ జగన్ హయాంలో రూ.మూడు వేలకు చేరుకునేందుకు ఐదేళ్లు పట్టిందని మాధవి ఎద్దేవా చేసారు. జులై నెలలో 7వేలు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పుథల సాంబ, రాళ్లబండి రామరాజు, రబ్బానీ, కృష్ణ, చిన్న మస్తాన్‌వలి, నాగూర్, ముత్తినేని రాజేష్, నారాదాసు రామ చంద్రప్రసాద్, బోడాల అశోక్, లక్ష్మణ్,బాలకృష్ణ, కిషోర్, తన్నీరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నరసరావుపేటలో టీడీపీ గెలుపుతో సంబరాలు

ఘన విజయం సాధించడంతో కోటప్పకొండకు పాదయాత్ర

కొత్తపాలెం నుండి టీడీపీ శ్రేణుల యాత్రను ప్రారంభించిన డా॥చదలవాడ



నరసరావుపేట, మేజర్‌న్యూస్: రెండు దశాబ్దాలుగా కలగా మిగిలిన విజయాన్ని భారీ మెజారిటీతో సాధించిన నేపథ్యంలో నరసరావుపేట నియోజకవర్గం కొత్తపాలెం గ్రామస్తులు కోటప్పకొండలో మొక్కులు తీర్చుకునేందుకు పాదయాత్రగా బయలుదేరారు. తెలుగుదేశం పార్టీ శ్రేణుల సంతోషాన్ని, అభిమానాన్ని చూసి భావోద్వేగంతో పాదయాత్రను ప్రారంభించారు.ఎన్నో కుట్రలు మరెన్నో కుతంత్రాలు కుయుక్తులు పన్నినా ప్రజలు తెలుగుదేశం పార్టీకి నరసరావుపేటలో భారీ మెజారిటీ అందించడం పై హర్షం వ్యక్తం చేశారు.జగన్ రెడ్డి పై ప్రజలు ఎంతగా విరక్తి చెందారో, తిరుగుబాటుకు ఏ స్థాయిలో తెగించారో మొన్నటి ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు. రెండు దశాబ్దాలుగా నరసరావుపేటను శాసిస్తున్న గోపిరెడ్డి లాంటి అరాచక శక్తులను తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజలు ఏకమై ఇంటికి పంపించారు.ఇటువంటి ఘనవిజయాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరికీ అంకితం ఇస్తున్నానని ఎమ్మెల్యే డా॥చదలవాడ అరవింద బాబు తెలిపారు. పాదయాత్రగా బయలుదేరిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పాదాభివందనాలు తెలిపారు.ఇంతటి చిత్తశుద్ధి పార్టీ అంకితభావం కలిగిన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి మాత్రమే సొంతమన్నారు.పాదయాత్రను భావోద్వేగంతో కూడిన సంతోషం మధ్య ఎమ్మెల్యే డా॥చదలవాడ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.